కథానిక

# ఆరాధన

కొంపెల్ల విశ్వం & జ్యోతిర్మయి

చప్పట్లు మ్రోగాయి

మారు మ్రోగాయి

మళ్ళీ మళ్ళీ మ్రోగాయి

అదొక సన్మాన సభ. సభలో ఇసుక వేస్తే రాలనంతమంది జనం

అనుకున్నట్టు అది సామాన్య సభ కాదు సన్మాన సభ ఆ సన్మానం సామాన్య వ్యక్తికి కాదుమరి

మహా రచయిత చక్రపాణి గారికి

అందుకే ఆ చప్పట్లు, అభినందనాలు ఆ ప్రశంసలు, పొగడ్తలూను. చక్రపాణి రచనకు అకాడమీ అవార్డు వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేయబడిన ఆ సభలో రామ్మూర్తి కూడా ఉన్నాడు

చక్రపాణి రామ్మూర్తికి ఆరాధ్య రచయిత

చక్రపాణి పట్ల రామ్మూర్తికి అంతటి ఆరాధన పెరిగేందుకు చాలా కారణాలే ఉన్నాయి

రామ్మూర్తికి తెలిసినంత వరకు చక్రపాణి వందలాది కథలు నవలలు వ్రాయలేదు. వ్రాసినరచనలను వ్రేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు.

కావలసింది క్వాలిటీ అంటారా రచయిత

ఆయన రచనల్లో అద్భుత కల్పనలూ అభూతకాల్పనికాలూ ఊహాకందని అవాస్తవిక సంఘటనలూ ఉండవు-అందుకే అనేకులు, అంటే నేలమీద నడుస్తూ ఆకాశాన్ని చూడకుండా నడుస్తున్న నేలనే చూస్తూ నడిచే సామాన్యులు, ఆలోచనాపటిమ కలవాళ్ళూ అనేకులు ఆయన రచనలను అభిమానిస్తారు-

రామ్మూర్తికి ఆయనపట్ల అభిమానం పెరిగిన కారణాల్లో ఇదొకటి ముఖ్యమైనది. రామ్మూర్తికేకాదు అతడి స్నేహితుడైన సుబ్బారావుకి, చెల్లెలు సుశీలకుకూడా "చక్రపాణే" అభిమాన రచయిత

ఒక పత్రికలో "వ్యాట్ నెక్స్ట్ నైట్" అనే ఆయన కథ అనేకులను ఆకట్టుకోవడమే కాదు నేషనల్ అవార్డు కూడా తీసుకుంది. అందులో త్రాగుబోతు మనస్తత్వాన్ని అతడి నైతిక పతనాన్ని చాలా చక్కగా గుండెలను కదిలించేరీతిలో వివరించారు రచయిత.

"దారి తప్పిన జీవితం"లో వ్యభిచారుల నీచపు బ్రతుకులను, సంఘంలో వారిస్థానాన్ని కన్నీరు ఒలికించేలా ప్రతిబింబింప చేసారు చక్రపాణి

"చక్రపాణి కథల్లో ప్రొటోప్లాజమ్ ఉంటుంది" అంటాడు సుబ్బారావు

"ఆ కథలన్నీ అసలైన మానవ జీవితాలకు ప్రతిబింబాలు, నిండైన మానవతకు చిహ్నాలు" అంటుంది సుశీల.

మొత్తానికి రామ్మూర్తితో పాటు సుబ్బారావు, సుశీల కూడ చక్రపాణి అంటే విపరీతమైన అభిమానాన్ని పెంచుకున్నారు. చివరి చక్రపాణి రచనలను ఎవరైనా విమర్శించినా వాదించి ఖండించేవరకు వచ్చారు-

చక్రపాణి నవల "మానవలు" ఒక ప్రముఖ వారపత్రికలో సీరియల్ గా వస్తున్న సమయంలో చంద్రశేఖరం ఊరినుండి వచ్చాడు కాకినాడనుండి, చంద్రశేఖరం రామ్మూర్తికి మేనత్తకొడుకు అంతేకాదు అతడు పెద్దవాడు చిన్న సైజు రచయితగా అప్పటికే పేరుపడ్డవాడూను, "మానవలు" నవల పూర్తి కాకుండానే అనవలకు ప్రశంసాపూరిత ఉత్తరాలు వరుసగా పత్రికలో వస్తూనే ఉన్నాయి. ఆ వ్రాసినవాళ్ళలో రామ్మూర్తి, సుబ్బారావు, సుశీలకూడా ఉన్నారు

"ఆ త్రాగుబోతు రచనలను మెచ్చుకోనేందుకు మీకుకూడా తయారయ్యారా" అన్నాడు చంద్రశేఖరం

ఆమాటలు విన్న రామ్మూర్తి ఉలిక్కిపడ్డాడు.

సుబ్బారావు మాత్రం కోపిగా ప్రశ్నించాడు

"త్రాగుబోతని నీకెలా తెలుసు? మీరిద్దరూ బాయ్ ఫ్రెండ్సా?

ఛ అలాంటివి నాకు పట్టవు

మరి ఎలా చెప్తున్నావు? ఈ సారి సుశీల కాస్త కోపంగా అడిగింది

ఎలాచెప్పేదేముంది! ఆధారంతోనే చెపుతున్నాను తూర్పు గోదావరిజిల్లా రచయితలసమావేశం జరిగినపుడు రచయితలంతా కలిసి త్రాగడం నాకు తెలుసు వాళ్ళతోపాటే చక్రపాణి చిత్తుగా మత్తుగా త్రాగడం అందరికీ తెలుసు...

[తరువాయి 15వ పుటలో]

# ఆరాధన

[10వ పుటనుండి]

అయితే రచయితగా నువ్వుకూడా రామ్మూర్తి ఏదో అనబోయేటంతలోనే

నాలాంటివి నచ్చనివి రావని చెప్పలేను గదా! మీ ఆరాధ్యరచయితలన్న అవలక్షణాలన్నీ నాకు కూడా ఆపాదిస్తేనే గానీ మీ మనసులు నెమ్మదించవా? అన్నాడు గట్టిగానే

శాస్త్రివర్యులు వెంటనే జవాబు చెప్పలేదు

చంద్రశేఖరం ఉన్న నాలుగు రోజుల్లోనూ చక్రపాణిని గూర్చి ఏదో ఒక చెడు విమర్శ చేస్తూనే ఉన్నాడు. అతడు వెళ్ళిపోయిన తరువాత సుశీల కోపంగా అంది "అంతటి రచయిత కాలేక పోయాననే అసూయ కాబోలు! అందుకే మాటి మాటికీ ఆయనను గూర్చి చెడుగా మాట్లాడేవాడు" అని

రామ్మూర్తి అవునన్నట్టుగా తల పంకించాడు కానీ సుబ్బారావు అవునన లేదు

"అసూయ కూడా కావచ్చును కానీ చంద్రశేఖరం మాటల్లో నిజం లేకపోలేదు" అన్నాడు

అంటే రామ్మూర్తికి అర్థం కాలేదు అంతే మరేం లేదు. నాన్నగారి స్నేహితుడు రాజారావుగారు కూడా అలాగ అప్పుడప్పుడు మాటల్లో అంటూ ఉంటారు. ఆ చక్రపాణిగారికి చెడు వ్యసనాలున్నాయని, ఇద్దరికీ పరిచయం ఉందిలే కానీ నేనెప్పుడూ ఆమాటు పట్టించుకోలేదు.

"చంద్రశేఖరం పోనీ అసూయతో అన్నాడనుకుందాం, పర్యాయస్థుణ్ని గూర్చి రాజారాంగారు ఏందుకలా చెప్తారు? నిజమేననుకుందాం"

"ఛ నోర్మూయ్" అప్రసంగాన్ని తుంచేసాడు రామ్మూర్తి

కానీ ఆనాటినుంచి అడపా దడపా రచయిత చక్రపాణి గారిని గూర్చిన వివరాలను సేకరించేందుకు పట్టుదలతో ప్రయత్నించాడు రామ్మూర్తి. ఆ సేకరణలో ఆన్నాళ్ళు తానూహించని గనరు తెలియని వివరాలు చాలానే తెలిసాయి

"గొప్ప రచయితే కావచ్చు కానీ త్రాగుబోతు

సిగిరెట్లు, పేకలు జూదం

స్త్రీ లోలుడు ఇవన్నీ విని నీరైపోయాడు రామ్మూర్తి

ఎలాగు సెలవుల్లో టూర్ వేసుకున్నాంగా ఒక రోజు చక్రపాణి గారి దర్శనం చేసుకని వద్దాం మన అనుమానాలన్నీ తేలిపోతాయి అన్నాడు సుబ్బారావు.

రామ్మూర్తి, సుబ్బారావుకలిసి చక్రపాణి గారింటికి వెళ్ళారు

ఏదో వ్రాసుకుంటున్న చక్రపాణి గారు ఆ సమయానికది కట్టిపెట్టి వాళ్ళను సాదరంగా ఆహ్వానించారు.

అంత గొప్ప రచయిత ఇంటుగ్రావ్ ఇస్తాడేమో ననుకున్న వాళ్ళ మొదటి అనుమానం విడిపోయింది.

ఆయనరచనల మీద చాలా సేపు జరిగింది రామ్మూర్తి ఊహించలేదు ఆయన అంత నిరాడంబరంగా మాట్లాడుతాడని

సుమారు గంట, గంటన్నర రచనలపై చర్చ జరిగింది చక్రపాణిగారు కాఫీలు తెప్పించి యిచ్చారు.

"మీ అభిమానానికి కృతజ్ఞుణ్ణి" అని కూడా అన్నారు సంభాషణమధ్యలో కొంచెం ధైర్యంచేసి సుబ్బారావు అడిగేసాడు

"మిమ్మల్ని గూర్చి ప్రజలు రకరకాలుగా అనుకుంటారు అవన్నీ వింటుంటే మాకు చాలా బాధకలుగుతుంది అవన్నీ వట్టివని చెప్పండి. అనంగం నిండిన హృదయాలతో సెలవు పుచ్చుకుంటాం."

ఆ మాటలు వింటూనే చక్రపాణిగారు భావగర్భితంగా నవ్వారు అతర్వాత చాలాసేపు మౌనంగా ఉండి పోయారు.

ఆ మౌనం చూసిన రామ్మూర్తికి భయం వేసింది

చక్రపాణిగారు ఎటో చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తూ సిగిరెట్టుపొగ పీల్చి వదులుతూ నెమ్మదిగా అడిగారు

"మీరు నారచనలు చూసి ముగ్ధులయ్యారు. నన్నారాధించటం మొదలుపెట్టారు అంటే మీరు ఆరాధించేది వ్యక్తి నా చక్రపాణినా - చక్రపాణిఅనే వ్యక్తిలోని రచయితను అవునా?"

సుబ్బారావు రామ్మూర్తి కూడా అయోమయంగా తలఊపారు

"మీకు కావలసినది కలంలోని సిరాధనం అందులో మీకునచ్చినది, తోచినది ఇష్టంలేనిది ఉంటే నిర్మొహమాటంగా అడగండి. మీకూ నాకూ ఉన్న బాంధవ్యం అందేనుక అంతేగానీ వ్రాసినవ్యక్తిలో ఉంటే అందాలను వికారాలను కులముతాలను వ్యసనాలను అలవాట్లనుగూర్చి ఎప్పుడూ ఆలోచించకండి-

"అలా అయితే మీరు రచయితను రచయితగా చూర్చిపోయి వ్యక్తిగా అతడి వ్యక్తిగత జీవితంలోకి చొరబడుతున్నారన్నమాట

"ఉదాహరణకు నా భార్యను తీసుకుందాం ఆమెకు నా వ్యక్తిగతలోపాలనుగూర్చి ప్రశ్నించేహక్కు ఉన్నది. ఎందుకంటే ఆమెనన్ను వ్యక్తిగా భర

గా ఆరాధిస్తుంది కానీ ఒక రచయిత గా కాదు"

ఒకసారి అగి సిగరెట్టు పొగపీల్చి వదులుతూ మళ్ళీ అన్నాడు.

"నేనే కాదు ఏ కళాకారుడయినా అంతే అతడికి గొప్పతనం అతని కళను బట్టి వస్తుంది అంతేగానీ అతడు మానవ గుణాలకు మానవ బలహీనతలకు అతీతుడనుకోవడం అవివేకం. అతడూ సామాన్య మానవుడే. అతడిలోని కళాకారుడే మానవాతీతుడు"

అంటే మీరు చెప్పేది సుబ్బారావు గారిగాడు

అదే చెపుతున్నాను వినండి మీరు అడిగినది విన్నవి ఏమీ అబద్ధాలు మాత్రం కావు. మీకునిత్యావసరాలప్రక్కన కాఫీ, సినిమాలు, స్నేహాలు వంటివి ఎలా అవసరమో అలాగే నాకూ కొన్ని అలవాట్లుండవచ్చు అంతమాత్రం చేత వాటికి నేను బానిసనని నేను చెప్పను వాటి పెనవాఅత్మనిగ్రహం నాకుంది

ఒకవేళ అలాగే అనుకుని నన్ను నహ్యించుకుని నా రచనలు చదవడం మానేస్తారా? నన్నారాధించడం మానేస్తారా? నేనేమీ బాధపడను. నాలో కనిపించే లోపాలు నారచనల్లో కనిపిస్తే అడిగేహక్కు మీకుంది ఆలోచించండి మీకు కావలసింది "చక్రపాణి" అనబడే సామాన్య మానవుడో లేక ఆదర్శరచయితనో అలాఅని చాలా స్వచ్ఛంగా నవ్వాడు

ఆయన మాటలు అర్థమయ్యాయా? రామ్మూర్తి సుబ్బారావుని అడిగాడు

ఊఁనిజమే మనంఅన్నాళ్ళబట్టి ఆరాధిస్తున్నది రచయితగా చక్రపాణినిగానీ వ్యక్తిగా కాదు. మనకు కావలసింది రచయిత అంతే ఆ మనిషిలోని రచయిత ఆ రచయితలోని మనిషి చాలా ఉన్నతమైనవాడుఅన్నాడుసుబ్బారావు

అవును కళాకారుడు ఎలా ఉంటేనేం? అతడిలోని కళ సాటిలేనిది స్వచ్ఛమైన హృదయంలో అతని కళను ఆరాధించగలవాడే నిజమైన కళారాధకుడు అన్నాడు రామ్మూర్తి ★

# నగరంలో ఈవారం

## 'మందారాల మకరందాలు' ఆవిష్కరణ— 'యువభారతి' వికాసలహరి రెండవ భాగం

యువభారతిని గురించి ప్రత్యేకంగా నేనీవారం వ్రాయనవసరంలేదు ఈ సాహితీసాంస్కృతికసమితి చేస్తున్న సాహితీసేవ అందరికీ తెలిసినదే. ప్రతిఏడాది వలె ఈసారికూడ యువభారతి తన దశమ వార్షికోత్సవాలను ఈ నెల ఏడవ తేదీన ప్రారంభించింది ఆనాటి కార్యక్రమంలో యువభారతీయుల కథాసంకలనం 'ఉదయం', సాహితీమిత్రుల కథాసంకలనాలు కథావాహిని రెండు భాగాలు ప్రముఖ హాస్యరచయిత శ్రీ రావూరు వెంకటసత్యనారాయణరావు గారు ఆవిష్కరించారు.

రెండవ సాహిత్యోపన్యాస వికాసలహరిలో ప్రముఖ కవి డా॥ సి నారాయణరెడ్డిగారు వ్యాఖ్యవ్రాసిన "మందారాల మకరందాలు— (బమ్మెర పోతనగారి భాగవతంలోని మధురమైన పద్యాలకు) శ్రీ పానమామళ్ళై వరదాచార్యులుగారు ఆవిష్కరించారు

తొలుతగా సంస్థ అధ్యక్షులు శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తిగారు సభాధ్యక్షులు శ్రీ బి రామరాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖామాత్యులను, ఆవిష్కరణకర్త శ్రీ పానమామళ్ళై వరదాచార్యులను మందారాల మకరందాల వ్యాఖ్యాత డా॥ సి నారాయణరెడ్డిగారిని సభాసదులకు పరిచయం చేయగా యువభారతి సమావేశకర్త శ్రీ వంగపల్లి విశ్వనాథంగారు విన్నపాలు చెప్పారు

అనంతరం శ్రీ సుధామగారి స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభింపబడి, అధ్యక్షత వహించిన రామరాజుగారి ఉపన్యాసానంతరం "మందారాల మకరందాలు" శ్రీ పానమామళ్ళై వరదాచార్యులుగారు ఆవిష్కరించి చక్కని వ్యాఖ్యతో చక్కని భాషాపటిమతో సుందరంగా, వివరంగా చెప్పగలిగిన నారాయణరెడ్డిగారి ప్రతిభను వివరించారు. మందారాల మకరందాల ఆవిష్కరణసందర్భంగా శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావుగారు మంగళాశాసనంతో సభికులనాకర్షించారు.

తరువాత "మందారాల మకరందాల" వ్యాఖ్యాత ప్రముఖ కవివరేణ్యులు డా॥ సి నారాయణరెడ్డిగారు బమ్మెర పోతనామాత్యుని భాగవతంలోని మందారంలాంటి పద్యాలను కొన్నిటిని చదివి చక్కటి వ్యాఖ్యానం చేశారు యువభారతి అలవాటుప్రకారం డా॥ సి. నారాయణరెడ్డిగారి 300 రూపాయలు పారితోషికం ప్రకటించి, అధ్యక్షులు శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తిగారిచే అందజేయగా తిరిగి ఆ పారితోషికాన్ని యువభారతికివిరాళంగా అందించారు నారాయణరెడ్డిగారు.

[తరువాయి 20వ పుటలో]